THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 102086 సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No H 92

సంవత్సరానికి ... ఆర నెలకు ... మూడు నెలలకు ... నిడివాపి ... అదివారం ... మూడు నెలలకు చందా పంపరాదు.

గోపాలన్, నంబూద్రిపాద్‌ల విడుదల

(విశేషం, 6 ఏప్రిల్ 27)

కేరళలో డిటెన్షన్‌లోఉన్న పార్లమెంటు అతివాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎ. కె. గోపాలన్, అతివాదకమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ మరి 47 గురు డిటెన్యూలు విడుదలకావించబడుతూ నేడు ఉత్తర్వులు జారీ అయ్యాయి. నేడు విడుదలవుతున్నవారిలో 40 మంది పెరోల్ మీద ఉన్నవారే. ఇకపోతే కేరళలో 8 మంది అతివాద కమ్యూనిస్టులు మాత్రమే ఇంకా డిటెన్షన్‌లో ఉన్నట్లు.

సంపుటి: 19 సంచిక: 108 హైదరాబాదు, గురువారం 28-4-1966 4 పేజీలు 7 పైసలు

అవాంతర స్థితిపోదు, కొన్నిప్రాంతాలకే రక్షణ సంబంధాలు

లోకసభలో హోంమంత్రి శ్రీనందా ప్రకటన

కేంద్ర ప్రభుత్వనిర్ణయం వివరిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

దేశములో అవాంతర పరిస్థితిని ప్రస్తుతానికి రద్దు పరచడం జరగదనీ భారత రక్షణనిబంధనలు మాత్రం కొన్ని సరిహద్దు రాష్ట్రాలకు కేంద్ర పాలిత ప్రాంతాలకు రక్షణకు సంబంధించిన కొన్ని ప్రయోజనాలకు పరిమితం చేయడం జరుగుతుందనీ నేడు లోకసభలో కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రకటించారు

రాజ్యాంగం ప్రకారం ప్రకటించిన ఒకఉత్తర్వును రద్దుపరిస్తే ఆ ఉత్తర్వు అంశాలు అమలు జరగవలసివస్తే ప్రాంతాలలో వాటిని పరిమితంగా అమలుపరిచే అవకాశం లేదు కాబట్టి రాజ్యాంగం పరిధిలోనే ఇబ్బందిల్లా అవాంతర పరిస్థితిని రద్దుపరచడం ప్రస్తుతం జరగడంలేదని శ్రీ నందా వివరించారు.

నేడు లోకసభలో శ్రీ నందా ఈ ప్రకటన చేయగానే ప్రతిపక్షాలవారు "సిగ్గు సిగ్గు" అని నినాదాలు కూడా చేశారు.

హోంశాఖ పద్దులపై చర్చ నేడు చేపట్టబడినప్పుడు శ్రీ నందా ఆత్మయిక పరిస్థితి తొలగించ జడదని తెలిపారు- రక్షణ నిబంధనల్ని పరిమితము చేస్తూ ప్రస్తుత పార్లమెంటు సమావేశములోనే తగు శాసనం ప్రవేశపెట్టబడుతుందనీ మామూలుచట్టాలనే అనుసరించి అవసర చర్యలకు గాను వాడుకోవాల్సిందిగా రాష్ట్రాలకు సలహా నివ్వబడ్డాయనీ శ్రీ నందా అన్నారు- అత్యయిక పరిస్థితి కింద ప్రభుత్వాధికారులు తీసుకున్న చర్యలకు గాని వారిపై ఎట్టి నేరారోపణలు అరుగకుండా రాజ్యాంగములో సవరణ తేవాలన్న ఆలోచన ఉన్నట్లు కూడా ఆయన చెప్పారు- దేశములో ప్రెసిడెన్షియల్ డిటెన్షన్‌లో ఉన్న 168 మంది డిటెన్యూల్లో 25 మంది తప్ప అందరినీ విడుదలచేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు-

రక్షణ నిబంధనలు అనుసరించే రాష్ట్రాలు. ప్రాంతాలు ఏవో రాష్ట్రపతి ప్రకటనలో స్పష్టపరచబడగలదని శ్రీ నందా తెలియజేశారు.

హిందీ భాషావ్యాప్తికై స్వచ్ఛంద సంస్థలకు కేంద్ర సహాయం

దరఖాస్తులు పంపుకొనే గడువు తేదీ జూన్ 31

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

దేశంలో వివిధ ప్రాంతాలలో అందును ముఖ్యంగా హిందీ మాట్లాడని ప్రాంతాలలో హిందీప్రచారకస్వచ్ఛంద సంస్థలు, సంఘాలు హిందీ భాషా వ్యాప్తికి, ఇతర కార్యక్రమాలు నిర్వహించడానికిగాను 1966 - 67 లో ఆర్థిక సహాయం నిమిత్తం దరఖాస్తులు పంపుకోవలసిందిగా కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ కోరడమైంది. ఈదరఖాస్తులు 1966 మే 30 వ తేదీలోగా కేంద్ర మంత్రిత్వ శాఖకు పంపుకోవాలి ఆయా సంస్థలు, సంఘాలు దరఖాస్తులు రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖల ద్వారా పంపుకోవాలి. కేంద్ర విద్యా మంత్రిత్వశాఖకు వీటిని సకాలములో పంపడానికి వీలుగా కనీసము 30 రోజులు ముందుగా రాష్ట్రప్రభుత్వ విద్యాశాఖకు అందచేయ్యాలి.

దరఖాస్తు ఫారాలు, నియమనిబంధనావళి కేంద్ర విద్యామంత్రిత్వ శాఖకు (భాషాభాగం 76 వ నెం గది, ఎం. బ్లాకు, న్యూఢిల్లీ) గానీ కలకత్తాలోని కేంద్ర హిందీ వ్యవహారాల డైరెక్టర్ కేంద్ర బాధ్యతాలయానికి గానీ ఈ కార్యాలయంశాలాకు మద్రాసులోని శాఖకుగానీ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖకుగానీ వ్రాసి తెప్పించుకొనవచ్చును.

గినీపై భద్రతామండలికి ఘనా ఫిర్యాదు

మాజీ అధ్యక్షులు నుక్రుమాకు ప్రోత్సాహం ఇస్తున్నందుకు

న్యూయార్క్, ఏప్రిల్ 27

పదవీభ్రష్టుడైన డాక్టర్ నుక్రుమాకు గినీ అధ్యక్షులు సోకోటోరె మద్దతు ఇస్తున్నందుకు భద్రతామండలికి ఘనా నేడు ఆక్షేపణను తెలిపింది. నుక్రుమాకు మద్దతు ఇవ్వడం ఘనా అంతరంగిక వ్యవహారాలలో జోక్యము కల్పించుకోవడమే అవుతుందని ఘనా ప్రతినిధి ఫెడిక్ ఆఖుర్ స్టు లేఖ వ్రాశాడు, ఆ లేఖలో గినీ అధ్యక్షులు సోకోటోరె చర్యలు యుద్ధ ప్రకటన అంతర్జాతీయ శాంతిభద్రతలకు ప్రమాదాన్ని కల్గించేవిగా ఉన్నాయనుకుని నూకు రాజకీయ ఆశ్రయాన్ని గినీ ఇవ్వడంలో అభ్యంతరంలేదని తెలిపాడు. ఘనాపై దాడిచేయడానికి నుక్రుమాకు గినీ కేంద్రంగా ఉపయోగపడరాదని ఈ లేఖలో సూచించాడు.

మెక్సికో యూనివర్సిటీ విద్యార్థుల హస్తగతం

మెక్సికోసిటీ, ఏప్రిల్ 27

మెక్సికో జాతీయ విశ్వవిద్యాలయాన్ని నేడు వేలమంది విద్యార్థులు హస్తగతం చేసుకొన్నారు. యూనివర్సిటి రెక్టర్‌ను విద్యార్థులు బలవంతంగా రాజీనామా చేయించిన తరువాత విద్యార్థులు విశ్వవిద్యాలయభవనాలను ఆక్రమించారు.

విశ్వవిద్యాలయ పరిపాలనలో మార్పులు, పరీక్షలు పెట్టాలని, లాస్కూల్ డైరెక్టర్‌ను తొలగించాలనివిద్యార్థులు చేసిన డిమాండ్‌ను గత రాత్రి రెక్టర్ అంగీకరించనందున విద్యార్థులు పై చర్య తీసుకొన్నారు.

పోపుతో గ్రోమికో

అంతరంగిక చర్చలు

అఖిల ఐరోపా అధినేతల అత్యున్నత స్థాయి సమావేశం జరగాలని రష్యా విదేశాంగ మంత్రి సూచన

వాటికన్‌సిటి, ఏప్రిల్ 27

ఇటలీలో అరుదైనవాలు చరిత్రాత్మకమయిన పర్యటన నేడు ముగించుకొని రష్యా విదేశాంగ మంత్రి ఆండ్రి గ్రోమికో 40 నిమిషాలపాటు పోప్ పాల్‌తో సమాలోచనలు జరిపాడు. అనంతరము విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ గ్రోమికో వియత్నాం, ఐరోపా రాజ్యాలు, తూర్పు ఐరోపా రాజ్యాలమధ్య వివాదాల పరిష్కారానికి అత్యున్నత స్థాయిలో ఐరోపా అధినేతల సమావేశం జరగాలని ప్రతిపాదించారు

ఒప్పందానికి రావాలన్న అభిప్రాయమే లేనప్పుడు మరితీవ్ర అవమానాలకు సంఘటనలకు ఒకరికొకరు తీసిపోకుండా సవాలుపెడతారు. పరస్పరంకలిసి జీవిస్తామని అది, అదిఅంటని ఇది ప్రతిపాదనలు పరిశీలిస్తుంటే ఒప్పందం పట్ల అభిలాష ఉన్నదని అని గ్రోమికోవిలేకరులు గోష్ఠిలో అన్నారు.

పోప్ పాల్ వేడికక్కడ రష్యావిదేశాంగమంత్రి అంగ్రి గ్రోమికోతోసమావేశం జరిపారు

ఒక ప్రముఖ కమ్యూనిస్టు అధికారిని పోప్ కలుసుకోడం ఇదేమొదటిసారి.

ఇటలీలో వి కమ్యూనిస్టుపార్టీని రష్యాపార్టీవైపు సుముఖంచేసుకోడమూ కైస్తవమతాధికారుల దృష్టిలో కూడా కమ్యూనిస్టుపార్టీ గౌరవ కలిగించడమూ గ్రోమికో పోప్ సందర్శనలో ఉద్దేశాలని భావించబడుతున్నది.

ఐరోపా అధినేతల సమావేశంలో శాంతిస్థాపన ముద్దేశించి రష్యా, ఇతర దేశాలూ కూడించిన వివిధ ప్రతిపాదనలు పరిశీలించవచ్చునని గ్రోమికో నేడు మాట్లాడుతూ విదేశీ బలాల్ని తగ్గించడం, విస్ఫోట ఉపసంహరించడం అణ్వస్త్ర రహిత ప్రాంతాల ఏర్పాటు, అన్నిటి సమస్త శాంతియుత పరిష్కారం మున్నగునవి ఆలోచించ తగునని కూడా ఆయన ప్రస్తావించాడు. యీ సమావేశములో అమెరికా పాల్గొనవచ్చునా అన్నవిశ్నకాయన ఐరోపా సమస్యలు ముఖ్యంగా ఐరోపారాజ్యాలకు ప్రధానమైనవి అనిఅనవలిచ్చాడు. పోప్‌తో తన సమావేశం పైత్రేటు స్థాయిని జరిగిందని పేర్కొంటూ గ్రోమికో తాము మాట్లాడిన అంశాలను గురించి వివరించనిరాకరించాడు.

పాత్రికేయులు ప్రముఖులు విచ్చేసినప్పుడు పోప్ వారితో గడిపే సమయంకన్న ఎక్కువ సమయం నేడు గ్రోమికోతో చర్చిస్తూ గడిపినట్లు పేర్కొనబడుతున్నది. ఇరువురూ యుద్ధాన్ని నిరోధించడానికి ప్రజల పాట్లు, శాంతిస్థాపనకు విధాంతశేదాలు, మతభేదాలు అడ్డురాకూడని స్థితిమున్నగువిషయాలు చర్చించినట్లు టాస్ వార్తాసంస్థ ఒక ప్రకటన కావించింది.

7 గురు తిరుగుబాటు కాంగ్రెస్‌వారు సస్పెన్షన్

ఉత్కళ కాంగ్రెసుచర్య

భువనేశ్వర్, ఏప్రిల్ 27

ఒరిస్సా కాంగ్రెస్ పార్టీ నుండి 7 గురు ప్రముఖ తిరుగుబాటు కాంగ్రెస్ నాయకులను సస్పెండ్ చేసినవి, వారిపై క్రమశిక్షణ చర్య తీసుకోబడుతుందని నేడు ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షులు ప్రియ కుమార్ పాణి ప్రకటించారు.

సస్పెండ్ చేయబడిన తిరుగుబాటు కాంగ్రెస్ నాయకులలో శ్రీ పద్మిత్ మోహన్ పట్నాయక్, శ్రీ ఉపేంద్ర మోహంతి, శ్రీ బనామలి పట్నాయక్, శ్రీ నూరేంద్రనాథ్ పట్నాయక్, శ్రీ మురళీధర్ శెనా, శ్రీ రంతనుకుమార్ దాస్, శ్రీ మనిమోహన్ టుడువున్నారు. చేయబడిన సస్పెన్షన్ తాత్కాలికమే అని భావించబడుతున్నది.

గోవా స్వాతంత్ర్య యోధుల సంఘ సభ్యుల అరెస్టు

పాణజీమ్, ఏప్రిల్ 27

గోవా స్వాతంత్ర్యయోధులసంఘం కార్యనిర్వాహక సమితి రెండవ వారమందిని నేడక్కడ పోలీసులు అరెస్టుచేశారు. సచివాలయంవద్ద పోలీసునిషేధాజ్ఞల్ని ఉల్లంఘించినందుకు పోలీసులు అరెస్టు చేసిన వారిలో సంఘం ఉపాధ్యక్షులు శ్రీ అల్వారో పెరైరా, కార్యదర్శులు శ్రీ లాకాల, శ్రీ మార్క్ ఫెర్నాండెజ్ శ్రీ ప్రభాకర్ గోడ్గి, తెంబె తదితరులు వున్నారు.

వీరందరినీ ఈరాత్రి 8-30 లకు విడుదలచేసినట్లు ప్రకటించింది

గోవాస్వాతంత్ర్య యోధులకు మహారాష్ట్ర ప్రభుత్వం పురస్కారాలు కల్పించడంకు విరసనగా ఈసంఘ సభ్యులు వీధులగుండా ఊరేగింపులు తీశారు. పురస్కారాల మంత్రిసభాధ్యక్షుడు మనమని చెప్పారు.

పాకిస్తాన్‌చేత ఫ్లైట్ ఒప్పంద ఉల్లంఘన

రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

కాశ్మీర్ ఒప్పందాన్ని పాకిస్తాన్ బుద్ధిపూర్వకంగా బహిరంగంగా ఉల్లంఘిస్తున్నదని బలప్రయోగము ద్వారా కాశ్మీరు పాలి చరలిగించ సాధించదానికే వైమానికుల్ని పంపిస్తున్నదని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడక్కడ జాతిని హెచ్చరిస్తూ పేర్కొన్నారు.

వాల్టు దివాల వైమానికాధికారుల సమావేశంలో శ్రీ చవాన్ ప్రసంగించారు. వైమానికశాఖ అప్రమత్తంగా మెలగాలన్నారు.

సేవాధికుల సమావేశాలు రూడాఢిల్లీలో జరుగుతున్నాయి నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సేవాధికుల సమావేశంలో పాల్గొన్నారు.

రక్షణమంత్రి శ్రీ చవాన్ భారత వైమానికశాఖ గత పెద్దయుద్ధములో చూపిన సామర్థ్యాన్ని ప్రశంసించి భారతీయ వైమానికులు అన్ని స్థాయిల్లోనూ మరింతమంచి నిరూపించుకున్నారన్నారు.

ఏర్ ఛీఫ్ మార్షల్ అర్జున్‌సింగ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు- వైమానికాధికారులు పాల్గొన్నారు 1964 లో సమావేశమైనారు.

వైమానికులకు ప్రొమోషన్ల అవకాశాలను కల్పించడాన్ని గురించి, వివాహితులకు తగు వసతులు కల్పించడాన్ని గురించికూడా రక్షణ మంత్రి శ్రీ చవాన్ తన ప్రసంగంలో ప్రస్తావించారు.

సాంఘిక సంక్షేమ రంగములో ప్రగతి

పంచవర్షప్రణాళిక నివేదిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

1965 63లో మెరూ బ్లు పథకాలు, మెరూబ్లు జాతుల ఉద్ధరణ కృషిలోనూ, స్థూలముగా సాంఘిక సంక్షేమ రంగములోనూ గణనీయమైన ప్రగతి సాధించబడింది.

వెనుకబడిన తరగతుల సంక్షేమం నిమిత్తం పెట్టుడు రూ- 29 84 కోట్లు వెచ్చించ జరిగింది- అంతకు ముందు సంవత్సరములో అయిత్తం రు-24.25 కోట్లు-

వివిధ ప్రణాళికలకింద వెనుకబడిన తరగతుల సంక్షేమం నిమిత్తం చేటాయి చబడిన సొమ్ము క్రమేణా హెచ్చుతూవచ్చింది- యిందు నిమిత్తం ప్రథమ ప్రణాళికా కాలములో రు- 25 99 కోట్లు. ద్వితీయ ప్రణాళికా కాలములో రు-77 54 కోట్లూ, తృతీయ ప్రణాళికా కాలములో రు.101 కోటు వెచ్చించబడింది-

కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖ తొలివార్షిక నివేదిక సమర్పించబడింది- అంటే 1965-66వ సంవత్సరపు నివేదికలో పైన విషయాలు పొందుపర్చబడ్డాయి- ఈమధ్య యీ నివేదికను పార్లమెంటు సభ్యులకు అందచేశారు-

1961వ సంవత్సరపు జనాభా లెక్కలప్రకారం, దేశంలో షెడ్యూల్డు కులాలకు చెందినవారు 6 45 కోట్లు, షెడ్యూల్డు జాతులకు చెందినవారు 2.98 కోట్లు నున్నారు.

సువాయాలోనిచైనీస్ కాన్సులేటు కార్యాలయం

ఇండోనేషియా హస్తగతం

జకార్తా, ఏప్రిల్ 27

తూర్పుజావాలోని సురబాయలో వున్న చైనా కాన్సులేట్ కార్యాలయాన్ని గత రాత్రి ఇండోనేషియన్ యువకులు హస్తగతం చేసుకున్నట్లు అంటారా వార్తా సంస్థ ప్రకటించింది.

స్థానిక చైనా పౌరులు కొయినీస్ కాన్సులేట్ కార్యాలయం ఎదుగా ప్రదర్శనలు జరుగగానే చైనా అధికారుల కార్యాలయం దాన్ని వెనుకకు ప్రదర్శకులకు ఇచ్చివేశారు- ఆ తరువాత ఈ ప్రదర్శకులు ఆ కార్యాలయాన్ని ఇండోనేషియన్ ప్రభుత్వాధికారులకు అప్పగించారు.

ఉత్తర సెలిబీస్ రీవుల్లో చైనా పాఠశాలలను స్థానిక యువజన స్వాధీనము చేసుకొని ప్రభుత్వ యాజమాన్యము క్రింద తెచ్చారు.

ఈశాన్య రైల్వేపై జరిగిన దాడులు

కేవలము విధ్వంసక చర్యలేనని రామ్‌సుభాగ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

ఈశాన్య రైల్వే కొండల విభాగములో ఇటీవల జరిగిన రైలుబండ్ల ప్రేలుడు ప్రమాదాలు ప్లాను ప్రకారం చేసిన విధ్వంసకచర్యలు తప్పమరేమికాదని రైల్వే శాఖ స్టేట్ మంత్రి రామ్‌సుభాగ్‌సింగ్ నేడు లోకసభలో తెలిపారు.

శ్రీ సింగ్ రైలు పేలుడులు జరిగిన ఇమ్‌డింగ్ డివులకు వెళ్ళి పరిశీలించి వచ్చారు. రైలుపెట్టెల ప్రేలుడు కయి వాడిన పేలుడు పదార్థాలు తీవ్రమైన శక్తికలవని అవి విదేశాల నుండి సరఫరా అయివుండవని అనడములో సందేహంలేదని వీరన్నారు. ఈ విచ్ఛిన్నకర చర్యలన్నీ ఈ ప్రాంతములో అరాజకాన్ని సృష్టించి ఈ ప్రాంతపు తీవ్రవాది అయిన రైల్వే శైమ విధ్వంసం చేయడమే అయిఉన్నదని, దేశభద్రత సంఘటితతత్వంపై ఇట్టి విచ్ఛిన్నకర చర్యల తక్షణం అణచివేయాల్సి ఉన్నదని శ్రీ సింగ్ ప్రకటించారు

అస్సాం పర్యటనలో తాము అస్సాం ముఖ్యమంత్రి మరియు ఆతని మంత్రి మండలి సభ్యులతోను, ప్రభుత్వాధికారులతోను చర్చించామని రక్షణ సర్వాట్ల పెంచాలని సూచించామని తెలిపారు. వారంతాఇట్టి విధ్వంసకార్యకలాపాలు జరిగే ప్రదేశాలవైపు కదిపెట్టి అక్కడి మండి విద్రోహులను పట్టుకోవాలని, రైలుదారిని బిడ్డలు టూనల్‌లకు భద్రతను కల్పించాలని వీటిని పూర్తిగా సైన్యం అజమాయిషీలో ఉంచాలని రాష్ట్ర పోలీసు విభాగాలని పెంచాలని అంగీకరించారు

మచిలీ కమాన్ వద్ద అగ్నిప్రమాదం

హైదరాబాద్, ఏప్రిల్ 27

గతఅర్ధరాత్రి పత్తర్ గట్టి- మచిలీ కమాన్ వద్ద ఒక మూడంతస్తుల భవనములో అగ్నిప్రమాదముసంభవించింది. భవనం తగుల బడుతుండగా మూడో అంతస్తులో చిక్కుకొని పోయిన నగల వ్యాపారస్తుడు శ్రీ మహాదేవ ప్రసాద్, ఆయన భార్య శ్రీమతి పుష్పాదేవి, 18 నెలల శిశువును అగ్నిశమనదళం వారు అతికష్టంమీద కాపాడ గలిగారు. తీవ్ర గాయాలకు లోనయిన ఆ కుటుంబాన్ని ఆసుపత్రిలో చేర్చారు.

మాజీ మేయర్ శ్రీ శిర్కాం సత్యనారాయణ ఆత్మహత్య

భార్యమృతి కూడా: కుమారుడు మాత్రం ఆస్పత్రిలో కోలుకొంటున్న స్థితి

విశాఖపట్నం, ఏప్రిల్ 27

విశాఖపట్నం నగరమాజీమేయరు ప్రముఖ కాంగ్రెసువాది, నగరవ్యాపారస్తుల సంఘ ప్రధాన కార్యకర్త అగు శ్రీ శిర్కాం సత్యనారాయణ (50) నేడు చనిపోయారు. ఆయనభార్య కూడా మరణించింది. 7 వ తరగతి చదువుతున్న 11 సంవత్సరాల కుమారుడు మాత్రం స్పృహలేని స్థితిలోఅస్పత్రికి చేర్పబడి అక్కడ కోలుకుంటున్నాడు.

శ్రీ శిర్కాం కుటుంబం ఈఉదయం ఆత్మహత్యకు తలపడినట్లు భావించబడుతున్నది. శ్రీ సత్యనారాయణ గురువారాత్రి యథావిధిగా పడుకొని ఉదయం 5 గంటలకులేచి భార్యను మంచినీళ్ళు తెమ్మన్నారట తరువాత తెల్లని పొడి ఆనీళ్ళలోకలిపి భార్యచేత కుమారునిచేత త్రాగించి తామూ త్రాగారట. విషమట వారు స్పృహతప్పి పడిపోయారు పనిమనిషివచ్చి ఈ సంగతి తెలుసుకొని చుట్టుపక్కలవారిని పోలీసులను పిలువవలసిందిగా స్పృహలేనిస్థితిలో ముగ్గురినీ ఆసుపత్రికి చేర్చారు. కార్యకర్తలిరువురూ చనిపోయారు. కుమారుడు మాత్రము కోలుకుంటున్నాడు.

ఆర్థిక సమస్యలవల్ల, ఇటీవలగా ఎదురైన నష్టాలవల్ల శ్రీ శిర్కాం సత్యనారాయణ ఆత్మహత్యకు పాల్పడినట్లు ఊహించబడుతున్నది.

కేంద్ర నేరపరిశోధన శాఖ వార్షిక నివేదిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

కేంద్ర నేరపరిశోధనశాఖ ప్రభుత్వోద్యోగులలో అవినీతి, లంచగొండితనం, మొదలయిన వాటికి సంబంధించి, కొత్తగా పట్టుకున్న కేసుల సంఖ్య, గత సంవత్సరములో పోలిస్తే, ఈయేడు చాలా యెక్కువగా వుంది- కేంద్ర నేరపరిశోధనశాఖ గత సంవత్సరం 1895 కేసులు కొత్తగా పట్టుకోగా, ఈయేడు ఈ శాఖ పట్టుకున్న కేసుల సంఖ్య 2.89కు పెరిగింది. కేంద్ర నేరపరిశోధన శాఖ శాఖలకు వార్షిక నివేదికలో ఈ వివరాలు ఇవ్వబడినాయి.

అవినీతిని నివారించటానికి 1965 నుంచి తీవ్రముగా చర్యలు తీసుకున్నారని ప్రత్యేక పోలీసుసంస్థ కొత్తగా పట్టుకున్న కేసుల సంఖ్య, 15 శాతం వత్సరములో పోలిస్తే వాటి సంఖ్య పెరిగిందని 1965లో 551 కేసులు మాత్రమే పట్టుకోడము జరిగిందని, ఈ నివేదికలో తెలుపబడింది.

ఈ నివేదిక మొత్తం 64 పేజీలుంది కేంద్ర నేర పరిశోధనశాఖ సాధించిన విజయాలను ఈ నివేదికలో వివరించారు.

రాధాకృష్ణన్ నిన్న సాయంత్రము సభలో ఇచ్చారు. ఈ నిర్బంధ శిక్షణ వల్ల పెయింట్ జాన్ అంబులెన్సుకు మద్దతు లభించగలదన్నారు.

ఇండియన్ రెడ్‌క్రాస్ పాస్టిటెయింటుజాన్ అంబులెన్సు ఆపోసియేషన్ అంతర్జాతీయ నిర్వహణ సమావేశములో ప్రసంగిస్తూ ఈ సౌకర్యాలు రేపేవలను ప్రకటించారు.

ఇండియా, జపాన్-సోవియట్ ఏకీభావం

చైనా సమాధాన్ని ఎదుర్కొనుటకు అవసరం

లండన్, ఏప్రిల్ 27

ఇండియా-సోవియట్ యూనియన్ సహకారం జపాన్ మద్దతుతో పర్యవేక్షణ ఆసియాకూటమి రైనా సమాధాన్ని సమర్థంగా అడ్డుకొనగలదని మాజీ బ్రిటిష్ ప్రధాని పర్ అలెక్ డగ్లాస్ హోం అన్నారు. ఆసియాలోని స్వతంత్ర రాజ్యాలు తమ భద్రతను తామే చూసుకొనవాలని పాశ్చాత్య రాజ్యాలు ఆధారాన్ని తమవైపునకు వడంమానాలని ఈయన అభిప్రాయపడినారు.

ఇండియా-పాకిస్తాన్ల స్నేహం మంచాన్నాళ్ళ ముచ్చట

టెలిఫోన్, టెలిగ్రాఫ్ సంబంధాలు మళ్ళీ అసంతృప్తికరస్థాయికి చేరుకున్నవట

అమృతసర్, ఏప్రిల్ 27

తాష్కెంట్ ఒప్పందము జరిగిన పిమ్మట ఇండియా పాకిస్తాన్‌లమధ్య తిరిగి ప్రారంభింపబడిన టెలిఫోన్, టెలిగ్రాఫ్ సంబంధాలు చాలావు ఇప్పుడు మళ్ళీ రద్దయినట్లే సాగుతున్నట్లు తెలుస్తున్నది. తాష్కెంట్ ఒప్పందము తరువాత కొన్ని వారాలు మాత్రమే ఈ టెలిఫోన్ టెలిగ్రాఫ్ సంబంధాలు సరిగా సాగాయి.

సరిహద్దులవరకూ టెలిఫోన్, టెలిగ్రాఫ్ సంబంధాలపునరుద్ధరణకు భారత ప్రభుత్వం అన్ని నిర్మాణాలనూ పూర్తి చేసిందిగాని పాకిస్తాన్ కూడా భాగంలో ఏమి జరిగిందో తెలియరాకేదు టెలిగ్రాములు వేసినా సరవడం లేదు. కరాచీలోని భారతహైకమిషన్ వారు పంపిన టెలిగ్రాములే అప్పుడప్పుడు లండన్ మీదుగా పంపబడుతున్నాయి.

ఢిల్లీ-లాహోర్, కలకత్తా-ఢాకాల మధ్యగల టెలిఫోన్ టెలిగ్రాఫ్ సర్వీసులు అసంతృప్తికరంగా సాగుతున్నందుకు భారత ప్రభుత్వం ఆక్షేపణపత్రం పంపినా పాకిస్తాన్ మౌనం పాటిస్తున్నది.

8 వ శతాబ్దియందు రష్యా-ఆఫ్ఘనిస్థాన్‌లో బౌద్ధ మతం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

గత మూడేళ్ళుగా సోవియట్ రష్యా, ఆఫ్ఘనిస్థాన్‌లో జరుగుతున్న పురాతత్వ పరిశీలనలవల్ల ఈ ప్రాంతాలపై ఒకవాడు బౌద్ధ మత ప్రభావము విశేషంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

ఆయాప్రాంతాలలో జరిపిన ప్రత్యేకాలలో ఇటీవల బుద్ధభగవానుని విగ్రహాలు, బుద్ధభగవానుని జీవిత విశేషాలను తెలియపరచే వివిధ శిల్పాకృతులు, తథాగతుని బోధలు చెక్కబడిన శిలలు తెలుపబడాయి.

క్రీ. శ. 8 వ శతాబ్దిలో ఆఫ్ఘనిస్థాన్‌పై బౌద్ధమత ప్రభావం మిక్కుటముగా ఉన్నట్లు చరిత్రకారులు చెప్పుతున్నారు. అయితే ఆప్రాంతములో బౌద్ధమత ప్రభావానికిగాను ఆలోచ్చిత్రి బౌద్ధ సన్యాసులతో కూడిన ప్రచారసంఘాలను పంపాడానే విషయాన్ని చరిత్రకారులింకా ధృవపరచలేదు.

(యు. పి. యస్)

జాతి సమైక్యతకు రక్షణ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి

అవసరమని శ్రీ థామస్ ఉద్బోధ

కట్నీ, ఏప్రిల్ 27

మన దేశ పరిహద్దులను కాపాడుకోడానికి జాతీయ ఐక్యతా సుస్థిరతకు రక్షణ ఉత్పత్తిలో స్వయంసమృద్ధతను సాధించుకోవలసిన ఆవశ్యకతను నేడిక్కడ రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ ఎ.యమ్. థామస్ పొక్కిచెప్పారు.

ఇక్కడ రూ ఒకకోటి ఖర్చుతో వెలిపోల్చిన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ యూనిట్ ఫారీ రోలింగ్ మిల్లుకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ మిల్లు షెల్స్, కార్టరిడ్జుల కోసము కావలసిన ఇత్తడి స్ట్రిప్‌లను ఉత్పత్తి చేస్తుంది

ఆయన కార్మికులను సంబోధిస్తూ మీచేతుల్లోనే మన సైనికదళాల శక్తి దాగివుందని ఉద్గరించారు.

స్వయంసమృద్ధతను సాధించుకోకపోవడానికి అడ్డంకి యంత్రాలకొరత మనదేశంలోని యంత్రాలు 40 నుండి 50 సంవత్సరాల కాలము మాత్రం పనిచేయగలుగుతాయి ఈ స్థితిలో మంచి యంత్రాలను నిర్మించి కర్మాగారాల ఉత్పత్తిని పెంచవలసిన అవసరముందని శ్రీ థామస్ అన్నారు

1964-65, 65-66 సంవత్సరాలలో దేశంలో ఎన్నడులేనంతగా రక్షణ ఉత్పత్తి కొనసాగిందని ఆయుధాలు, మందుగుండుసామగ్రి అత్యధికముగా తయారు చేయబడినాయని మంత్రి చెప్పారు

1972 వేసవి ఒలింపిక్ ఆటలు రోమ్, ఏప్రిల్ 27

1972 వేసవి ఒలింపిక్ ఆటలయిన మ్యూనిచ్ పెంక్టు చేయబడింది.

విద్యాశాఖలో క్లాసు 2 గెజిటెడ్ ఉద్యోగాలలో సరాసరి నియామకం

హైదరాబాదు, ఏప్రిల్ 27

విద్యాశాఖలో క్లాసు 2 గెజిటెడ్ ఉద్యోగాలలో సరాసరినియామకాలు జరుపుకున్నందుకు ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘము తీవ్ర కలవరం తెలుపుతున్నది

ఉపాధ్యాయవృత్తిలో పున్నవారికి పదోన్నతి ప్రమోషన్ అవకాశాలు పుడవేళ కలవర్పచేస్తుంది. సుమారు పై ఉద్యోగాలకి పుడే ప్రమోషన్ అవకాశాలను రద్దుచేసి వరకు తగ్గించి సరాసరి నియామకాలు జరిపే పద్ధతి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటనలు ఆశ కలిగించినప్పటికీ ఉపాధ్యాయుల సంఘ విజ్ఞప్తిని సరాసరి 2 గెజిటెడ్ అసిస్టెంటు ఉద్యోగాలను పదోన్నతులని విద్యాశాఖాధికారులు కూడా తమ ఉద్యోగాలలో మోమోషన్ ద్వారా వ్యతిరేకించింది.

కాలిన పిన్ కాదు.
ప్రభాత్ ఇంక్
ప్రభాత్ ఇండస్ట్రియల్ వర్క్స్, అలిగఢ్-(మహారాష్ట్ర)

2వ వారం
యావత్ ప్రపంచాన్ని భయోత్పాతంలో ముంచిన రాతనుడు
ఓ. ఎస్. ఎస్. 117
మిషన్ ఫర్ ఎ కిల్లర్
(పరియోజనులకు మాత్రమే)
(తుస్టుమన్ కలర్, ఫాక్స్‌స్కోప్)



నౌరంగ్-హైదరాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30
-విజయ రిలీజ్

6 వ సంయుక్త వారం
మినర్వా ఫిక్చర్స్: (మద్రాసు)
సూరజ్
(టెక్నికలర్)

తా: వైజయంతిమాల, రాజేంద్రకుమార్, అజిత్, ముంతాజ్, జాగిర్దార్, దేవిద్, ఆగ, జానీవాకర్.
దర్శకత్వం: టి. ప్రకాశరావు
సంగీతం: శంకర్ - జైకిషన్
జమ్‌ఖుద్ మహల్
(పర్‌కండిపల్లు). హైదరాబాద్
మినర్వా-పక్కింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
మినర్వాలో ఆటలవేళలలో అడ్వాన్సుగా టిక్కెట్లు రిజర్వుచేసుకోండి
మరియు అశోక్ నిజామాబాద్, శ్రీవిజయ హన్మకొండ
తదుపరి మార్పు:
రీగల్ - లాతూర్
అశోక్ దేశాయ్ అండ్ కంపెనీ, రిలీజ్

నగరంలో ఇద్దరు గజదొంగల అరెస్టు

హైదరాబాదు, 27 ఏప్రిల్ 27

అంటవగరాలలో ఇటీవల వరుసగా కొన్ని దొంగతనాలు చేసిన ఇద్దరు పేరు మోసిన గజదొంగలు మోమిన్ అలీ, అన్వర్ అలీని పోలీస్ క్రైమ్ బ్రాంచి వారు నిన్న అరెస్టు చేశారు.

మోమిన్ అలీవద్ద బేగంబజారులో, లేక్ బజారులో 10 చోట్లలో మొత్తం రూ. వెయ్యి విలువగల వెండి-బంగారు నగలు పట్టుబడినాయి.

అన్వర్ అలీవద్ద పోలీసులు రూ. 800 విలువగల వస్తువులను పట్టుకొన్నారు.

మే 9 నుండి గోఖలే శత జయంతిఉత్సవాలు

పూనా 27 ఏప్రిల్ 27

సర్వెంట్స్ ఆఫ్ ఇండియాసొసైటి స్థాపకులు స్వర్గీయ గోపాలకృష్ణ గోఖలే శత జయంతి ఉత్సవాలను ఇక్కడ సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటి భవనాలలో రాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్ మే 9 న ప్రారంభిస్తారు.

సొసైటీ అధ్యక్షులు పండిత హృదయ్ నాథ్ కుంజ్రూ అధ్యక్షత వహిస్తారు.

జాతీయ నాయకులు గోఖలే జీవితం తదితర అంశాలపై వరుసగా మే 10, 11, 12 న డా॥ సి. పి. రామస్వామి అయ్యర్, శ్రీ పి. యస్. సవ్రూ, డా॥ డి ఆర్. గాడ్గిల్ ఉపన్యసించగలరు.

ఈ సందర్భములో గోఖలే ఉపన్యాసాలు, రచనలతో కూడుకున్న రెండో సంపుటాన్ని కూడా ఆవిష్కరిస్తారు.

మహబూబ్‌నగర్ అభివృద్ధి కృషి సమీక్ష

మహబూబ్‌నగర్, 27 ఏప్రిల్ 27

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ స్థాయీసంఘం సమావేశము నిన్న ఇక్కడ కలెక్టర్ శ్రీ ఎస్. ఎన్. అచంట అధ్యక్షతన జరిగింది.

వరియోజన విద్యా పథకం అమలు నిమిత్తం అచ్చంపేట్ పంచాయత్ సమితికి రు. 10 వేలు మంజూరుచేశారు.

ఈ జిల్లాకు తెలంగాణ ప్రాంతీయ సంఘం కేటాయించిన రు. 75 లక్షలలో రు. 42 లక్షలు రోడ్లనిర్మాణానికిగాను మంజూరు చేయగా ఇంకనరకు రు 33 లక్షల వ్యయం జరిగినది.

ట్రాక్టర్ కొనుగోలుకు అచ్చంపేట సమితికి రు. 15 వేలు అమంగల్, కొల్లాపూర్ బ్లాకులలో విద్యుచ్ఛక్తి నాగలికోసం రు. 5 వేల చొప్పున మంజూరు చేశారు. 1966-67లో ఆంధ్రప్రదేశ్‌లో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు అమలుచేయడములో ఈజిల్లా ప్రథమస్థానం పొందినదని తెలుస్తున్నది.

--

మిడ్జిల్ పంచాయత్ గ్రామసభ

మహబూబ్‌నగర్, 27 ఏప్రిల్ 27

మిడ్జిల్ పంచాయత్ కార్యాలయములో ఇటీవల జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ కె. కె. రెడ్డి గ్రామసభకు ప్రారంభోత్సవము చేశారు.

సర్పంచ్ శ్రీ బి. పాపిరెడ్డి సభకు నివేదిక సమర్పించారు. మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ కోటేశ్వరరావు అధికోత్పత్తికి తీసుకున్న చర్యలను వివరించారు.

కల్వకుర్తి పంచాయత్ సమితి అధ్యక్షులు శ్రీ డి. గోపాలరెడ్డి ముగింపు ఉపన్యాసం ఇచ్చారు.

శ్రీ బి. పాపిరెడ్డి వందన సమర్పణ చేశారు.

ఇట్టి అవినీతిని పెంచుతున్నది. కంట్రోళ్లు కోటాలు పర్మిట్లన్నవే గూడా ఈ అవినీతికి ప్రధాన ఆశయాలైనవి.

మన దేశంలో అవినీతి, లంచగొండితనం, హత్యలు, దోపిడులవంటి నేరాలు ఇతర దేశాలతో పోల్చిచూస్తే అధికముగా లేకపోవచ్చును. వాస్తవముకన్నా ప్రచారమే అధికముగా ఉండవచ్చు. ప్రభుత్వ కృషికి అనధికారులు గూడా అండదండగా నిలబడుతే ఈ నేరాల నిర్మూలన సుకరమై సమాజంలో ఆరోగ్యప్రదమైన వాతావరణం ఏర్పడుతుంది. అనధికార సంస్థలు ఇట్టి నేరాల ఆచూకీ తీయడంలోను, పట్టి ఇవ్వడంలోను ఎక్కువ శ్రద్ధ చూపాలి.

అందాన్ని చేకూర్చే చికిత్సలు

మాస్కో, 26 ఏప్రిల్ 26

ఒకమనిషికి వంకర ముక్కు, వంకర చెవులో వున్నాయనుకొండి వాటివల్ల ఆతని జీవితానికి నష్టము ఏమీ కలగనిమాట నిజమే. కాని, అవి ఆ మనిషిలో అనేకసార్లు మానసిక వ్యధకు కారణాలుకావచ్చు. చాలా తరచుగా యీలోపాలు, మనుష్యుల ప్రవర్తనలను, మనోభావాలను మార్చివేస్తూ వుంటాయి. వారు నలుగురితో కలవరు. యెవరికీ కనబడకుండా ఒంటరిగా వుండటానికి ప్రయత్నిస్తారు. ప్రకృతివల్లనూ, ప్రమాదాలవల్లనూ వచ్చిన ఆలోపాలను సరిదిద్దేసంస్థ ఒకటి రష్యన్ ఫెడరేషనులో వుంది అదే సౌందర్యపోషణ శాస్త్ర పరిశోధక సంస్థ. రష్యన్ ఫెడరేషన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ దానిని నిర్వహిస్తోంది.

మేము ఆసంస్థను సందర్శించడానికి వెళ్ళినప్పుడు, విశాలమైన వేదికలు, కొద్దిగా పైకి వంపు తిరిగివున్న ముక్కు చిరునవ్వులతో వికసించిన చక్కని ముఖముగల ఒక యువతిని మాకు పరిచయం చేశారు. ఆ అమ్మాయిబాలా సంతోషంగా వుంది. శస్త్రచికిత్స ఆమె రూపు రేఖలనే పూర్తిగా మార్చివేసింది. అంతకు ముందున్న వంకర ముక్కు ఆమెను అందవికారిగా చేసింది. అప్పుడు ఆమెను కొందరు జాలితోనూ, కొందరు అసహ్యంతోనూ చూస్తూ వుండేవారు. ఆమెనలుగురితో కలిసేదికాదు. కలిసినా ఎవరితోనూ మాట్లాడేది కాదు. ఆమె ముఖములో వున్న లోపాన్ని యీసంస్థవారిప్పుడు సరిచేశారు. అందమైనదానిగా చేశారు.

ఆదేవిధంగా పక్కలకు పొడుచుకు వచ్చే పెద్ద చెవులుండి అందవికారంగా కనబడే మరొక యువకునికి కూడా శస్త్ర చికిత్స చేయబడింది. అతడిప్పుడు చక్కగా వున్నాడు.

ఈ సంస్థవారు, పుట్టుకతో వచ్చిన లోపాలను మాత్రమే సరిచేయడము లేదు. ప్రమాదాలవల్ల అందవికారులైనవారిని కూడా బాగుచేస్తున్నారు. బొగ్గుగని ప్రమాదములో వికృతమైపోయిన ఒక గని పనివాని ముఖానికి విద్యుచ్ఛక్తితో ప్రత్యేక చికిత్స చేసి మామూలు ముఖంలాగా తయారు చేశారు. అలాగే ఒక స్త్రీ ముఖంమీద వున్న మశూచికపు మచ్చలను, ఒక బాలుని ముఖంమీదవున్న కాలిన మచ్చలను కూడా పోగొట్టారు.

అయితే, చర్మరోగాలవల్ల ఇతర వ్యాధులవల్ల ఏర్పడే మచ్చల మాట ఏమిటి? వాటినికూడా ఆ సంస్థవారు రూపు మాపుతున్నారు. విద్యుచ్ఛక్తి సహాయముతో కొన్ని రకాల కణితులను పోగొడుతున్నారు. ప్రదర్శనములో నున్న నక్షత్రపు సహాయముతో పులిపిరి కాయలను బాధ కలుగకుండా తొలగిస్తున్నారు.

అంతేగాక మరొక రకపు రోగులకు చికిత్స చేసే విభాగము కూడా ఆ సంస్థలో వుంది వారంతా ప్రకృతివల్లగాని, ప్రమాదాలవల్ల గాని, అందవికారులయినవారు కారు. గొప్పలోనం. అదొక వీరోచిత కార్యమనుకుని చేతుల మీద చిన్నతనములో వచ్చిన పొట్లు పొడిపించుకున్నవారు. ఇప్పుడా చేతులను యితరులకు కనబడకుండా కప్పివెట్టుకుంటున్నవారు. శస్త్రచికిత్సలద్వారానూ, విద్యుచ్ఛక్తి సహాయముతో ఆ పచ్చబొట్లను పోగొడుతున్నారు.

ఆ సంస్థవారు ప్లాస్టిక్ శస్త్రచికిత్సల ద్వారానే గాక, శరీరవ్యాయామాలు పై పూతలకుపయోగించే క్రీములు మలామాలు మొదలైనవాటి ద్వారా కూడా సౌందర్యపోషణకు తోడ్పడుతున్నారు.

అంతేగాక, ముఖాలకుపయోగించే పౌడర్లు, క్రీములు మొదలైనసౌందర్య పోషక పదార్థాలలో హార్మోనులు, ఎంజైమ్స్, విటమినులు, ఎమినోయాసిడ్సుకూడా చేర్చి తయారు చేస్తున్నారు. జీవశాస్త్రరీత్యా యీపదార్థాలు శరీరాన్ని ఆరోగ్యవంతముగా వుంచుతాయి.

అయితే ఒకరికి మంచిచేసేవి మరొకరికి చెడు చేయవచ్చు. ఈ పరిశోధక సంస్థలో పనిచేసే నిపుణులకు ఎవరికి ఏది ఉపయోగించాలో తెలుసు. ఉదాహరణకు రక్తపు పోటుతో బాధపడే స్త్రీ ముఖానికి మర్దనచేయకూడదు. ఆదేవిధంగా సున్నితమైన ముఖానికి నీటి అవిరితో స్నానం పనికిరాదు. అయితే, ఎక్కువ కొవ్వుతో బిడ్డకాచే ముఖాలకు అవిరి పట్టడము మంచిది. దానివల్ల శరీరపు సూక్ష్మరంధ్రాలలో వున్న కొవ్వు కరిగిపోయి అవి శుభ్రపడతాయి.

ఇంకొక విషయాన్ని కూడా మనం తెలుసుకోవాలి. స్నోలు, క్రీములు, పౌడర్లు మొదలయినవి ముఖానికి అందాన్ని, యౌవనాన్ని తెచ్చిపెట్టవు. ఈ సౌందర్య చికిత్సలతోపాటు శరీరపు ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవడము చాలా ముఖ్యం. అవసరమైతే మందులు, విటమినులు, హార్మోనులు తీసుకోవడం, ఆహార నియమాలు పాటించడం, పనిచేయడం, శరీర వ్యాయామం చేయడం, తగిన విశ్రాంతి తీసుకోవడం మొదలయిన జాగ్రత్తలు వహించాలి.

ఇట్టతలను పోగొట్టడానికి, లేదా జుట్టురాలుటను చాలవరకు తగ్గించడానికి, తలమీది చర్మం బిరుసెక్కడము లేక ఎక్కువతడ్డు కారడం మొదలైన వాటికి కూడా ఈ సంస్థవారు కొత్త పద్ధతులనుపయోగించి చికిత్స చేస్తున్నారు.

నేటి సౌందర్య పోషణ శాస్త్రము, ఇతర విజ్ఞానశాస్త్ర శాఖలైన శరీరశాస్త్రం, జీవరసాయన శాస్త్రము, జీవధాతు శాస్త్రం మొదలయినవాటిపైనే ఆధారపడి వుంది. మనుష్యుల ముఖాలలో వుండే లోపాలను సరిదిద్దడం, అకాల వార్ధక్యం రాకుండా చేయడం, వారుఎక్కువ రోజులు చురుకుగా పనిచేసేటట్లు చేయడం మొదలయినవే యీ సౌందర్య పోషణ శాస్త్రం నిర్వర్తించవలసినకర్తవ్యాలు.

(సోవియట్ వార్తా సంస్థ)

రెండు నెలల్లో కొత్త ఉక్కు కర్మాగారాల ఏర్పాటుపైనిర్ణయాలు

—శ్రీ టి. ఎన్. సింగ్

న్యూఢిల్లీ, 27 ఏప్రిల్ 27

బాల్లో ప్రణాళికలో ఉక్కు ఉత్పత్తికి ఆర్థికమైన రేటా యింపుల్ని ప్లానింగ్ కమీషన్ స్థిరపరిచిన పిమ్మట ముప్పుందు ఉక్కు కర్మాగారాల స్థాపన జరిగే ప్రదేశాల విషయమై తాను నిర్ణయం గైకొంటానని కేంద్ర ఉక్కు ఇనుము వ్యవహారాల మంత్రి శ్రీ టి. ఎన్ సింగ్ లోకసభలో ప్రకటించారు.

తన శాఖ పద్దులపై చర్చకు శ్రీ సింగ్ నేడు జవాబిస్తూ ఉక్కు ఉత్పత్తికి ప్లానింగ్ కమీషన్ ఆర్థిక రేటాయింపులు రానున్న రెండు నెలల్లో తేగలవన్నారు.

ఉక్కు కర్మాగారాల ప్లానింగ్ ముందు చూపుతో జాగ్రత్తగా జరుగవలసి ఉంటుందనీ దేశానికి 25 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవసరమౌతుందనీ వచ్చే రెండు ప్రణాళికల్లో ప్రస్తుత ఉక్కు ఉత్పత్తి పెంచుదల సాధించాలనీ శ్రీ టి ఎన్. సింగ్ అన్నారు.

చర్చ సందర్భంగా డిప్యూటీ మంత్రి శ్రీ పి సి సేథీ తోక్యం కల్పించుకొని దుర్గాపూర్ ఆలాయ్ కర్మాగారం మన్నుందు విస్తరింపజేసే విషయం ప్రభుత్వం పరిశీలనలో ఉందని తెలియజేశారు. కొన్ని తరహాల ఉక్కు ఉత్పత్తుల్ని డీ కంట్రోలు చేయాలన్న ప్రభుత్వం ధనాన్ని అయన సమర్థించారు. రాజ్ కమిటీ సిఫారసులిట్టి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని చెప్పారు.

మూడో ప్రణాళికలో ఉక్కు ఉత్పత్తి లక్ష్యాలు సాధించబడవందుకు ప్రభుత్వ ఉక్కు కర్మాగారాల్లో అసమర్థ నిర్వహణ సాగుతున్నదని చర్చ సందర్భంగా పలువురు సభ్యులు విమర్శించారు.

ఐదో ఉక్కు కర్మాగారం విశాఖపట్టణంలో ఏర్పాటు చేయాలని కొందరు ఆంధ్ర సభ్యులు హైస్పేటలో స్థాపించాలని కొందరు మైసూరు సభ్యులు ఆశ్చర్యపరిచారు. ఒరిస్సాలో ఇంకో ఉక్కు కర్మాగారం ఏర్పాటు కావాలని ఒక ఒరిస్సా సభ్యుడు కోరారు.

చక్కెర ఎగుమతుల వల్ల ఈయేడు 14కోట్ల విదేశీ మారకద్రవ్య లబ్ధి

న్యూఢిల్లీ, 27 ఏప్రిల్ 27

ఈ సంవత్సరంలో చక్కెర ఎగుమతులద్వారా 13-14కోట్ల రూపాయల విదేశీమారక ద్రవ్యము లభించగలదని కేంద్రవాణిజ్య వ్యవసాయ శాఖ ఉపమంత్రి శ్రీ ఎ.సి. పిండేవేడు లోకసభలో తెలిపారు. 1966లో 8 97 లక్షల టన్నుల చక్కెర ఎగుమతికి అనువుగా ఒప్పందాలు కుదుర్చుకోవానికి కార్మికుల సంస్థకు అనుమతి ఇవ్వబడినట్లాయన చెప్పారుకూడా.

చక్కెరధర కంట్రోలు చేయబడినందున ఎగుమతులవల్ల ధర పెరగడము గాని దేశంలో వాడకానికి కొరత ఏర్పడడం గాని ఉండబోదని ఆయన స్పష్టంచేశారు.

మరోప్రశ్నకు కేంద్రవాణిజ్యమంత్రి శ్రీ సి.సుబ్రహ్మణ్యం జవాబుచెబుతూ 1966 చక్కెర ఎగుమతుల వల్ల 11 26 కోట్ల విదేశీమారక ద్రవ్యము లభించిందనీ అయితే సబ్సిడీగా ఈ ఎగుమతులకై 17.5కోట్లు ఇవ్వాల్సివచ్చిందనీ దేశంలోధరకు విదేశాల్లో చక్కెర ధరకు ఇంతతేడా ఉందనీ అన్నారు సబ్సిడీ చెల్లింపు తక్కువగా ఉంటుందికాబట్టి ధర తక్కువగాఉన్న రాష్ట్రాల నుండే చక్కెర ఎగుమతులు జరుగుతున్నాయన్నారు.

--

పంజాబీ సూబా ఎల్లల నిర్ణయం

1961 జనాభా లెక్కల ప్రాతిపదికగా తీసుకొని పంజాబీ సూబాకు ఎల్లల నిర్ణయించాలని ప్రభుత్వం పరిహద్దు నిర్ణాయక కమిషన్‌కు సూచించడాన్ని అకాలీదళ్ కార్య వర్గము (సంప్రదింపు) నేడు విమర్శించింది. ఈ సరిహద్దుల నిర్ణయించడములో తహసీల్ ను యూనిట్‌గా తీసుకోవాలనడం గూడా సరికాదన్నది. 1961 జనాభా లెక్కలు భాషాప్రాతిపదికపై జరుగలేదని కేవలం మతప్రాతిపదికపై జరిగాయని భాషా ప్రాతిపదికపైనే సరిహద్దుల నిర్ణయం జరుగాలని ఈ కార్యవర్గం కోరింది.

జాతీయ దళాల తొలిజట్టు శిక్షణ పూర్తి

ఈనెల 30వ తేదీన డిప్లొమాల ప్రదానం

న్యూఢిల్లీ, 27 ఏప్రిల్ 27

ఇండోర్‌కు సమీపంలో పారబాహాలో కేంద్ర శిక్షణ సంస్థలో జాతీయ దళాలకోసరి శిక్షణ పూర్తిచేసిన దాదాపు 250 మంది బాల బాలికలకు ఈనెల 30వ తేదీన ఇక్కడ ప్రత్యేకముగా ఏర్పాటయ్యే ఉత్సవములో డిప్లొమాలు, సర్టిఫికేట్లు ప్రదానము చేస్తారు. వ్యాయామ విద్య, సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ అవార్డుల సాధన విషయంలో శిక్షణవంటి ఎన్నో విలీనంచేసి సరళ పద్ధతిగ పథకం ఒకటి రూపొందించి ఆ పథకం క్రింద ఈ సంస్థలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ పథకము దేశంలో అన్ని ఉన్నత పాఠశాలలోనూ అమలుపరచేందుకు 1965లో ప్రభుత్వం ఆమోదించింది. వివిధ రాష్ట్రాల నుంచీ కేంద్ర పాలిత ప్రాంతాలనుంచీ వచ్చిన యువతీ యువకులకు ఈ పథకము క్రింద గట్టి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇటువంటి శిక్షణ పొందిన తొలిజట్టు ఇదే.

నూనెమిల్లు ప్రేలుడు మృతుల సంఖ్య 42కి వృద్ధి

బొంబాయి, 27 ఏప్రిల్ 27

నిన్న యిక్కడ అమ్ రోలీ వద్ద నూనెమిల్లులో జరిగిన ప్రేలుడులో మరణించిన వ్యక్తుల సంఖ్య నేటి ఉదయం వరకు 42కి పెరిగినట్టు తెలుస్తున్నది.

ఈ ప్రేలుడు ప్రమాదం కారణాలను దర్యాప్తు జరపడానికి మహారాష్ట్ర ప్రభుత్వం ఏకైక సభ్యునితో దర్యాప్తు సంఘాన్ని నియమించిందని కార్మికమంత్రి శ్రీ యస్. యం. తికడే చెల్లడించారు.

మహబూబ్‌నగర్‌లో సినీ గాయకి శ్రీమతి జానకి సంగీత కచేరి

మహబూబ్‌నగర్, 27 ఏప్రిల్ 27

మహబూబ్‌నగర్ శాఖ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసయిటీ సహాయార్థము ఇటీవల టవున్ హాల్‌లో సినీ గాయకి శ్రీమతి యస్. జానకి సంగీత కచేరి శ్రీమతి జయలక్ష్మి బారాపణ అండ్ పార్టీ వారి నృత్యప్రదర్శనాలు కూడా జరిగాయి. రాష్ట్రశాఖ చైర్మన్ శ్రీమతి పొన్నమ్మభాగవతుల్నే సమక్షములో ఈ ప్రదర్శనలు జరిగాయి. జిల్లాకలెక్టర్ సతీమణి శ్రీమతి ఎస్. ఎస్. అచంట ఈకార్యక్రమాల ఏర్పాటుకు ఉత్సాహంగా పనిచేశారు.

అక్రమధాన్యం పట్టుబడి

హైదరాబాదు, 27 ఏప్రిల్ 27

విజయవాడలోని ప్రత్యేక గూఢచారి దళం నిన్న గన్నవరంలోని ఒక బియ్యంమిల్లుమీదదాడిచేసి 450 బస్తాల రహస్యధాన్యం పట్టుకున్నారు ఈ ధాన్యం విలువ 15 వేల రూపాయలుంటుంది.

ఈ గూఢచారి దళం ఏలూరులో రు.8200 విలువచేసే అక్కుళ్ల బియ్యం ఖమ్మంజిల్లాకు రహస్యంగా రవాణా అవుతుండగా పట్టుకున్నదికూడా. లారీ డ్రయివరు మరికొద్దరు అరెస్టయ్యారు.

....

దేశంలో కిరసనాయిలు కొరతలేదు

పంపకంలోనే లోపముందని శ్రీ అలగేశన్ ప్రకటన

న్యూఢిల్లీ, 27 ఏప్రిల్ 27

దేశంలో కిరసనాయిలు కొరత లేదు కాని పంపకం ఏర్పాట్లు మాత్రం సంతృప్తికరంగా లేవని నేడు లోకసభలో పెట్రోలియమ్ - కెమికల్స్ శాఖమంత్రి శ్రీ ఎ వి అలగేశన్ అంగీకరించారు.

కలకత్తా బొంబాయి. మద్రాస్ నగరాలలో కిరసనాయిలు కొరత తీవ్రముగాఉన్నందున అనేకమంది సభ్యులు కురిపించినప్రశ్నలవర్షానికిమంత్రిసమాధానమిస్తూ పంపకం ఏర్పాట్లను కట్టుదిట్టం చేయగలమని హామీఇచ్చారు. ఆయా రాష్ట్రాలలో కిరసనాయిలు ప్రజలకు సక్రమంగా అందుబాటులోకి వచ్చే ఏర్పాట్లుచేయవలసిందని కాము రాష్ట్ర ప్రభుత్వాలకు బ్రాశామని ఆయన చెప్పారు.

లేఖాపత్రి

మునిసిపల్ కార్పొరేషన్ సిబ్బంది వేతనాలు

ఆర్యా!

మున్సిపల్ కార్పొరేషన్‌లో శానిటరి ఇన్‌స్పెక్టర్స్ వాల్వ్ గ్రేడ్ క్లర్క్స్; శానిటరి జవాన్స్; కామాటిస్; స్వీపర్స్ తదితరులు కలరు. వీరి వేతనాలు అతి స్వల్పమైనవి. వీరు చేయునని క్లిష్టము; బాధ్యతలతో కూడి యున్నది. మున్సిపల్ వారు ఆఫీసులో క్లర్కులు చేయు పనిని "జవానులు" చేయుచున్నారు. కాని వేతనాలలో ఏమీమార్పులేదు. జవాన్స్ జాలవరకు "మెట్రిక్ లేషన్" ప్యాసైన వారున్నారు. శానిటరి ఇన్‌స్పెక్టర్స్ మెట్రిక్ ప్యాసై ఉన్న సరిపోవును. కాని చాలావరకుశానిటరిఇన్స్పెక్టర్లు బి. ఎ. తరితర డిగ్రీలున్నను వారికి ప్రమోషన్ ఇవ్వలేదు. వీరికి వేతనాలు కూడ తృప్తికరంగా లేవు.

